www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
ఆదివారం | 26 | జూలై | 2026 | పేజీలు: 08




# మెరుగైన వైద్య సేవలు

## అంకిత భావంతో పని చేయాలి

## శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్, అక్షిత బ్యూరో:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ఒక్కో మెడికల్ విద్యార్థి విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం డెబ్బై లక్షలు ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వ నియామకాల వల్ల ప్రభుత్వ ఉద్యోగం కల్పించడం జరిగిందని, ఇంత చేసిన ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే వైద్య అధికారులు అంకితభావంతో పని చేయాలని సభాపతి తెలిపారు. విభాగాల అధిపతులు హైదరాబాద్ నుండి రోజు వచ్చి పోవడం కాకుండా స్థానికంగా ఉంటే ఎక్కువ సమయం వైద్య సేవలు అందించవచ్చని ఆయన అన్నారు. మెడికల్ కాలేజీ అందుబాటులో ఉందని, కాలేజీ అధ్యాపకులతో పాటుగా హాస్పిటల్ హెచ్ఓడి లు కూడా తమ అనుభవాలను విద్యార్థులకు ..మిగతా 2లో



# సూపర్ సిటీగా నల్గొండ

## హైదరాబాద్ మాదిరిగా నల్గొండలో రోడ్ల ప్రగతి

## నల్గొండ ప్రగతే లక్ష్యం

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్:** నల్గొండ జిల్లా కేంద్రం, మర్రిగూడ జంక్షన్ వద్ద నామ్ రోడ్డుపై 65 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఫ్లైఓవర్ ను శనివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మర్రిగూడ ఫ్లైఓవర్ జంక్షన్ ను హైదరాబాద్ ఫ్లై ఓవర్ ల మాదిరిగా పెయింటింగ్స్, ఆర్ట్స్, ప్రముఖుల చిత్రాలతో మనసుకు ఆహ్లాదాన్ని కలిగించేలా తీర్చి దిద్దడం జరిగిందని చెప్పారు. మర్రిగూడ వద్ద నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ వద్ద అందరికీ తెలిసే విధంగా పేర్లు తెలిపే బోర్డ్ లతో పాటు, ఇండికేటర్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఫ్లై ఓవర్ నిర్మాణం వల్ల ఆక్సిడెంట్లు తగ్గే అవకాశం ..మిగతా 2లో



# బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**అదిలాబాద్, అక్షిత బ్యూరో :** ప్రజల్లో చట్టాలపై సమగ్ర అవగాహన పెంపొందినప్పుడే రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా వినియోగించుకోగలరని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా చట్టపరమైన సేవల సంస్థ (డీఎల్ఎస్ఏ) ఛైర్మన్ కె. ప్రభాకర రావు అన్నారు. న్యాయ అవగాహనను గ్రామస్థాయి వరకు విస్తరించి ఆదిలాబాద్ జిల్లాను వివాదరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ..మిగతా 2లో

# చైల్డ్ ప్రొటెక్షన్ వ్యవస్థను పటిష్టం చేయాలి

## పిల్లల రక్షణకు పంతుళ్ల పాత్ర కీలకం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానీ చంద్ర, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి, అక్షిత బ్యూరో :** పిల్లలకు సురక్షితమైన, భయరహితమైన విద్యా వాతావరణాన్ని కల్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్‌పర్సన్ శ్రీమతి జి. భవానీ చంద్ర పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవా సంస్థ (నాల్సా) రూపొందించిన “చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ టు చిల్డ్రన్ స్కీమ్--2024” అమలు, అలాగే తెలంగాణ పాఠశాల విద్యాశాఖతో కుదిరిన అవగాహన ఒప్పందంలో భాగంగా జిల్లా ..మిగతా 2లో

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
ఆదివారం |26| జూలై | 2026

## చైల్డ్ ప్రొటెక్షన్ వ్యవస్థను పటిష్టం చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో, జిల్లా విద్యాశాఖ సమన్వయంతో శనివారం సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నియమితులైన చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు ఒక రోజు సెన్సిటైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానీ చంద్ర, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లాలోని 239 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు 239 మంది ఉపాధ్యాయులను చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులుగా నియమించినట్లు అధికారులు తెలిపారు. వీరికి బాలల హక్కుల పరిరక్షణ, పాఠశాల స్థాయిలో సమస్యలను గుర్తించడం, చట్టపరమైన రక్షణ, సంబంధిత శాఖలతో సమన్వయం వంటి అంశాలపై సమగ్ర శిక్షణ అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానీ చంద్ర మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి సురక్షితమైన, హింసరహిత విద్యా వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనలో వచ్చే మార్పులను నిశితంగా గమనిస్తూ, బాలలపై వేధింపులు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మాదకద్రవ్యాల ప్రభావం, పోక్సో చట్టం, సైబర్ నేరాలకు సంబంధించిన అనుమానాస్పద పరిస్థితులు గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. పిల్లల రక్షణను అదనపు బాధ్యతగా కాకుండా సమాజానికి చేసే సేవగా భావించాలని ఆమె పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ప్రతి పాఠశాలలో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు సమర్థవంతంగా పనిచేస్తే బాలల రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. పిల్లలతో స్నేహపూర్వక వాతావరణాన్ని ఏర్పరచి వారి విశ్వాసాన్ని పొందాలని, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, సైబర్ భద్రత, ఆన్‌లైన్ మోసాలు, మానసిక ఆరోగ్యం, బాలల హక్కులు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి, ప్రవర్తనా మార్పులను ప్రారంభ దశలోనే గుర్తించి తల్లిదండ్రులు, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. సంజీవ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రాజారెడ్డి, వివిధ శాఖల అధికారులు, జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి నియమితులైన చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు (ఉపాధ్యాయులు) తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




**మొదటి పేజీ తరువాయి...**

పిలుపు నిచ్చారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా చట్టపరమైన సేవల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నాల్సా చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్' అవగాహన సదస్సు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బాలల రక్షణ అధికారుల ఓరియెంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం గర్భస్థ శిశువు నుంచి మరణించిన వ్యక్తి వరకు ప్రతి ఒక్కరి హక్కులను పరిరక్షించే గొప్ప రాజ్యాంగమని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

జిల్లా చట్టపరమైన సేవల సంస్థ కార్యదర్శి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు.ఉపాధ్యాయులను బాలల రక్షణ అధికారులుగా భాగస్వామ్యం చేస్తూ ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, సైబర్ భద్రత, బాలల హక్కులపై విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాదవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేష్, బాలల సంరక్షణ అధికారి రాజేంద్ర ప్రసాద్,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, బాలల రక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిటీగా నల్గొండ

**మొదటి పేజీ తరువాయి...**

ఉందని, నల్గొండ పట్టణ వాసులు కాలుష్యం బారిన పడకుండా అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఇదివరకే 750 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు మంజూరు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.చర్లపల్లి మర్రిగూడెంతో పాటు, మరికొన్ని చుట్టుపక్కల గ్రామాలలో రోడ్లు,డ్రైన్ల అభివృద్ధికి గాను మట్టి రోడ్డు లేకుండా అన్ని సిసి రోడ్లే వేసేందుకు 300 కోట్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు ప్రతిపాదనలు సమర్పించినట్లు మంత్రి వెల్లడించారు. రైల్వే ట్రాక్ వద్ద ఫ్లైఓవర్ రానుందని వాటి తెలిపారు.రోడ్ల నిర్మాణం సందర్భంగా భూములు కోల్పోయిన రైతులు నష్టపోకుండా గతంలో ఎవరూ చెల్లించని విధంగా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించిందని మంత్రి వెల్లడించారు. పట్టణంలో ఇటీవలే తాగునీటి పథకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయించడం జరిగిందని, మరో 290 కోట్ల రూపాయల మంజూరుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని ,నెల రోజుల్లో మంజూరు వస్తుందని ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. నల్గొండ పట్టణాన్ని సూపర్ సిటీగా తీర్చి





దిద్దుతానని ఇదివరకే చెప్పడం జరిగిందన్నారు.

నల్గొండ నియోజకవర్గంలో డబుల్ రోడ్ల నిర్మాణంతో పాటు, అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. బ్రాహ్మణ వెల్లెముల వద్ద మినీ ట్యాంక్బండ్ అభివృద్ధి, బక్కతాయికుంట పై భాగంలో 7 కోట్లతో చెరువు పనులకు, అలాగే పట్టణానికి అవసరమైన అదనపు సబ్ స్టేషన్ ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నల్గొండ అభివృద్ధికి ఎన్ని నిధులైనా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు.

ఆర్ అండ్ బి శాఖ ద్వారా రాష్ట్రంలో అన్ని హ్యాం రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తున్నామని, గతంలో మండలం నుంచి జిల్లా కేంద్రానికి డబల్ రోడ్లు లేవని ,తమ హయాంలో వీటిని చేపట్టడం జరుగుతున్నదని, నల్గొండ-దేవరకొండ 4 లైన్ల హ్యాం రోడ్ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా శంకుస్థాపన చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కూడా ఇలాంటి డబల్ రోడ్ల నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. దీని ద్వారా తెలంగాణలో ఆర్ అండ్ బి శాఖను రోల్ మోడల్ గా తీర్చిదిద్దనున్నామని తెలిపారు. అభివృద్ధితో పాటు, విద్య, వైద్య రంగాలలో నిరుపేదలకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని మంత్రి తెలిపారు.మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ,స్థానిక కార్పొరేటర్ పెరిక స్వాతి మాట్లాడారు.

మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి, కార్పొరేటర్లు బొడ్డుపల్లి లక్ష్మి,గుమ్మల జానకి, నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ జుకురి రమేష్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ పున్నమోహన్,ఈ ఈ శ్రీధర్ రెడ్డి ,డిఈ గణేష్,ఏ ఈ లు ,తహసీల్దార్ పరుశురాం, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు

**మొదటి పేజీ తరువాయి...**

నేర్పాలని ఆయన తెలిపారు.గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వలన నిధులను పెద్ద ఎత్తున మంజూరు చేయలేకపోతున్నామని అయినప్పటికీ ఉన్నంతలో అవసరమైన మేరకు నిధులను మంజూరు చేస్తున్నామని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధికంగా ప్రాముఖ్యత ఇస్తున్నదని ఆయన అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు అధికంగా వచ్చేది పేదలు మాత్రమేనని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వైద్య అధికారులు పనిచేయాలని ఆయన సూచించారు. వికారాబాద్ చుట్టూ గ్రామాలు ఎక్కువ, ఇక్కడ వైద్యం అందకపోతే హైదరాబాద్ పోవాల్సిన పరిస్థితీ ఉందని ఆయన అన్నారు.

పెద్దపెద్ద జబ్బులకు పేదలు ప్రవేటు ఆసుపత్రులకు వెళ్తే ఖర్చులు తట్టుకోలేక ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఉంటాయని ఆయన అన్నారు.ప్రభుత్వం పేదల కోసం ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల టెస్టులు, చికిత్సలు, ఆపరేషన్లు చేయడానికి అవసరమైన పరికరాలు, వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని సభాపతి అన్నారు.ప్రభుత్వం వందలు, వేల కోట్ల ఖర్చు చేసి బిల్డింగ్ లు, పరికరాలు, ఆపరేషన్ థియేటర్లు ఇతర వసతులు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ప్రభుత్వం ఎంత ఖర్చు చేసినా డాక్టర్లు,




సిబ్బంది నాణ్యమైన వైద్యం చేసి రోగులకు నయం జరిగితేనే సర్కారు వైద్యంపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.

మౌళిక వసతులు కల్పించడం మా బాధ్యత అయితే మంచి చికిత్స అందించడం వైద్యుల బాధ్యత అని ఆయన అన్నారు.వికారాబాద్ మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఉన్న వంద బెడ్ల వికారాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను 30 కోట్ల రూపాయలతో 330 బెడ్లుగా అభివృద్ధి చేయడం జరిగిందని, 50 బెడ్ల క్రిటికల్ కేర్ యూనిట్ కూడా త్వరలోనే అందుబాటులోకి రాబోతుందని ఆయన తెలిపారు.

వైద్య విద్యార్థులు అందుబాటులో ఉంటారు కాబట్టి ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని ఆయన అన్నారు.

మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ పోకుండా మన ఆసుపత్రిలోనే వైద్య సేవలు అందే విదంగా చూడాలని అధికారులకు సూచించారు.

జిల్లాలో ఎక్కడ లేని విధంగా కొడంగల్, వికారాబాద్ లలో జిల్లా ఆసుపత్రులు ఉన్నాయి కాబట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఆసుపత్రిలో ఏవైనా అవసరాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అదేవిధంగా సిబ్బంది కొరత ఉంటే కారుణ్య నియామకాల ద్వారా ఖాళీగా ఉన్న పోస్టులను నియమించేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ మాట్లాడుతూ సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా మాతా శిశు సంరక్షణ సేవలుఅందిస్తున్నామన్నారు. ఆసుపత్రుల్లో 100 శాతం ప్రసవాలు చేపడుతూ, నవజాత శిశువుల మరణాలు తగ్గే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.సుబోద్ కుమార్, డిసిహెచ్ఓ కోఆర్డినేటర్ డాక్టర్ ఆనంద్, ఐఎంఎ జిల్లా డాక్టర్ల అసోసియేషన్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి టి.సాయి చౌదరి, వివిధ విభాగాల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కొరకే

# కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**స్వీయారక్షణార్థం కాలనిలలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి**

**సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు,03 లీటర్ల మద్యం స్వాధీనం**

**సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి**



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం సిరిసిల్ల డీఎస్పీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.

ఈసందర్భంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 60 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, సంబంధిత యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న కొక్కుల ఆంజనేయులుపై కేసు నమోదు చేసి, 3 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు.

నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు అనుమానిత వ్యక్తులను (సస్పెక్ట్స్) తనిఖీ చేసి, వారి ప్రస్తుత కదలికలు, స్థితిగతులపై ఆరా తీశారు. ప్రస్తుతం వారు ఎలాంటి ఉపాధి చేస్తున్నారు, ఎక్కడ నివాసం ఉంటున్నారు,అనే వివరాలను సేకరించి, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు.

ప్రజల రక్షణతో పాటు వారికి భద్రత కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తులు లేదా నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయాలు కూడా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు.





అలాగే స్వీయ రక్షణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. భద్రతా పరమైన అంశాల్లో మరియు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

కాలనిలలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.

గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు.

ఈకార్యక్రమంలో పట్టణ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు నాగరాజు, గణేష్, రంజిత్, ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్ధార్థ హైస్కూల్‌లో ఘనంగా

# గోరింటాకు పండుగ....!

**ఆర్మూర్,అక్షిత ప్రతినిధి :** నందిపేట్ మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్‌లో శనివారం గోరింటాకు పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొని గోరింటాకు వేడుకను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిద్ధార్థ హై స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ దేవన్న మాట్లాడుతూ గోరింటాకు యొక్క ఆరోగ్య, ఔషధ ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. తెలుగు సంస్కృతిలో ఆషాఢ మాసంలో మహిళలు జరుపుకునే ప్రత్యేక సంప్రదాయ వేడుక గోరింటాకు పండుగ అని పేర్కొన్నారు. గోరింటాకు మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గోరింటాకు చేతుల అందాన్ని పెంచడమే కాకుండా, చర్మ సంబంధిత సమస్యలు, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పిస్తుందని వివరించారు.





భారతీయులు పాటించే ప్రతి ఆచారం వెనుక ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉంటాయని పేర్కొన్న ఆయన, వర్షాకాలంలో వాతావరణ మార్పుల వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను తగ్గించడంలో గోరింటాకు ఉపయోగపడుతుందని తెలిపారు. ముఖ్యం గా పొలాల్లో వరి నాట్ల సమయంలో ఎక్కువసేపు నీటిలో పనిచేసే మహిళలకు చేతులు, కాళ్లు ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా గోరింటాకు రక్షణగా నిలుస్తుందని చెప్పారు. గోరింటాకు గౌరీదేవికి ఎంతో ప్రీతిపాత్రమైనదని, ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవ డం పురాతన కాలం నుంచి కొనసాగుతున్న సంప్రదాయమని దేవన్న తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ వంశీకృష్ణ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 50 ఏళ్లు నిండిన గీత పనివారలకు పింఛన్లు వెంటనే మంజూరు చేయాలి

**గీత పనివారల సంఘం**

**జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి :** గీత పనివారలు సుమారు 20 ఏళ్ల వయస్సు నుంచే తాటి, ఈత చెట్లపైకి ఎక్కుతూ అత్యంత ప్రమాదకరమైన వృత్తిలో జీవనం సాగిస్తారని, 50 ఏళ్లకు చేరుకునే సరికి వారి శారీరక శక్తి తగ్గిపోవడంతో పాటు నరాలు బలహీనపడి ఇతర పనులు చేసే పరిస్థితి కూడా ఉండదని గీత పనివారల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ అన్నారు.గతంలో గీత పనివారల ఉద్యమాల ఫలితంగా 50 ఏళ్లు నిండిన గీత పనివారలకు పింఛన్ మంజూరు చేయాలనే డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకరించి సంబంధిత జీవోను జారీ చేసిందని గుర్తు చేశారు. ఆ జీవో స్ఫూర్తిని నిలబెట్టుకుంటూ అర్హులైన గీత పనివారందరికీ 50 ఏళ్లు నిండిన వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా, జీవో నెం. 560 ప్రకారం గీత పనివారలకు తాటి, ఈత చెట్ల వనాల అభివృద్ధి కోసం ఐదు ఎకరాల భూమిని కేటాయించి వారి జీవనోపాధికి భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గీత పనివారల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, సొసైటీ అధ్యక్షులు ఎర్ర వెంకటేశం, లగ్గోని యాదయ్య, బాలగోని మల్లయ్య, కూనూరు కృష్ణ, బాలగోని నరసింహ, భూపతి నరసింహ, గోపగోని సహదేవ్, బాలగోని శంకర్, కూనూరు నరసింహ, చెరుకు శివరాజ్, గుణగంటి కన్నయ్య, ఆకిటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఊ. సాంబశివరావు 6వ వర్ధంతి



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**సాహితీవేత్త, సాంస్కృతిక పోరాట సారథి, విప్లవ కవి, రచయిత, ఉద్యమాల ఉపాధ్యాయుడు ఊ.సాంబశివరావు ఆరవ వర్ధంతి కార్యక్రమం శనివారం తొండ తిరుమలగిరి పూలే అంబేడ్కర్ తెలంగాణ చౌరస్తా లో , సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా బహుజన కమ్యూనిస్టు పార్టీ (బీసీపీ) రాష్ట్ర నాయకులు జాజుల శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. ఊ.సా జీవితం తన చదువు జ్ఞానం, ఆలోచనలు, రచనలు ఉపన్యాసాలు అనేక పోరాటాలు రూపాలు దాల్చుకొని బడుగు బలహీన వర్గాలు , పేద ప్రజల అభ్యున్నతికి, కుల వర్గాలకు, ప్రాంతాలకు అతీతంగా బహుజన రాజ్య స్థాపనకు పునాదిరాళ్లుగా నిలుచాయని అన్నారు. మార్క్సిజానికి అంబేద్కరిజానీ జోడించి వర్గకుల జెమిలీ పోరాటాల ద్వారా మాత్రమే విప్లవం జయప్రదం అవుతుందని మనిషిని మనిషి దోపిడి చేసే రాజ్యం నశించి సమసమాజం ఆవిర్భావం జరుగుతుందని ఆయన గాఢంగా విశ్వసించేవారని, అదే మార్గంలో అడవిలో ఆదివాసులను, మైదాన ప్రాంతాలలో పట్నంలో పల్లె సీమల్లో వేలాదిమంది లక్షలాదిమంది యువతీ యువకులను ప్రభావితం చేసి విప్లవ చైతన్యాన్ని నింపి పోరాట మార్గంలోకి తీసుకువచ్చిన ఘనత ఉ సా. కే దక్కుతుందని కొనియాడారు. అదే కోవలో మారోజు వీరన్న లాంటి మహా యోధునికి కూడా ఉసా ఆదర్శంగా, మార్గదర్శకంగా నిలిచాడని తెలిపారు. నేటి యువతరం మార్క్స్ పూలే,అంబేద్కర్ ఊసా, మారోజు పోరాటాలను ఆలోచనలతో బహుజన రాజ్య స్థాపన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కడెం లింగయ్య , బూర్గుల ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కందుకూరి సోమన్న, బీఆర్ఎస్ నాయకులు కందుకూరి ప్రవీణ్, ఫతేపురం యాదగిరి, పులిమామిడి సోమన్న బిక్షం, పోరెళ్ళ లక్ష్మయ్య, బీసీ జేఏసీ నాయకులు బ్రహ్మం, యాకయ్య, జంపాల మల్లేష్, జంపాల రమేష్, నరేష్, సైదులు రాజు, సన్నాయిల ఈశ్వర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# జవుల (బి)లో సీసీ డ్రైన్ పనులకు అడ్డంకి

**రూ.20 లక్షల అభివృద్ధి పనులు వివాదంలో అక్రమ నిర్మాణం తొలగించాలని గ్రామస్తుల డిమాండ్ కలెక్టర్ జోక్యం కోరిన వార్డు సభ్యుడు**



నిర్మల్ అక్షిత బ్యూరో, జూలై 25: నిర్మల్ జిల్లా తానూర్ మండలం జవుల (బి) గ్రామపంచాయతీలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు వివాదంలో చిక్కుకున్నాయి. గ్రామంలో చేపడుతున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు ముధోల్--తొండాల ఆర్ అండ్ బి రహదారి పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణం అడ్డంకిగా మారిందని గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు దుప్పుడే నాగరావు ఆరోపించారు.

ఆయన తెలిపిన వివరాల ప్రకారం, ఆర్ అండ్ బి శాఖ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా ఇంటిని నిర్మించడంతో డ్రైన్ పనులు నిలిచిపోయాయని చెప్పారు. పనుల్లో భాగంగా ఇంటి ముందు ఉన్న మెట్లను తొలగించడంతో ఇంటి యజమాని కాంట్రాక్టర్‌తో వాగ్వాదానికి దిగడంతో పాటు కోర్టు ద్వారా నోటీసులు జారీ చేయించారని పేర్కొన్నారు. దీంతో గ్రామంలో అభివృద్ధి పనులు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులందరూ తీర్మానం చేసినప్పటికీ, అక్రమ నిర్మాణాలను తొలగించే విషయంలో గ్రామ సెక్రటరీ నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. పంచాయతీరాజ్ శాఖ, ఆర్ అండ్ బి శాఖ అధికారులు సమన్వయంతో సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు.

అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుని సీసీ డ్రైన్ పనులను నిరంతరాయంగా పూర్తి చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గ్రామస్తుల ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని పంచాయతీరాజ్ శాఖ ఎంపీడీవో, ఎంపీవో, డీఎల్పీఓ, డీపీఓతో పాటు సంబంధిత ఆర్ అండ్ బి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి గ్రామంలోని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని వార్డు సభ్యుడు దుప్పుడే నాగరావు, షేక్ సాజిద్‌తో పాటు పలువురు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## విత్తన మేళ

మహబూబ్ నగర్, అక్షిత న్యూస్: డైరెక్టర్,రాష్ట్ర వ్యవసాయ శాఖ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ జిల్లాలోని అన్ని మండలాలలో జూలై 27,28, 29 మూడు రోజులపాటు ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో శాస్త్రవేత్తలు సూచించిన ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను రైతులందరికీ అందుబాటులో ఉంచడానికి గాను మండలానికి ఒకటి చొప్పున లివిత్తనమేళలె నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ తెలిపారు. ఈ విత్తన మేళలో కంది, మినుము,పెసర, సజ్జ, మొక్కజొన్న ,ఆముదం మరియు పొద్దుతిరుగుడు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రస్తుత ఎల్ నినో వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా తగిన పంటలను వేసుకొని అధిక దిగుబడి సాధించాలని . మరిన్ని వివరాలకు రైతులు ఆయా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించవచ్చని ఆయన ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామాన్ని పర్యావరణ రహితంగా తీర్చిదిద్దుకోవాలి

**ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం...**

**దండు మల్కాపురం గ్రామ సర్పంచ్ గిర్కాటి నిరంజన్ గౌడ్**

**ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్**



చౌటుప్పల్/ అక్షిత న్యూస్: దండు మల్కాపురం గ్రామపంచాయతీ పరిధిలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. హై స్కూల్ దగ్గర మొక్కలు,పెద్ద చెరువు దగ్గర ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్, ఎస్ఐ శంకర్ లతో కలిసి ఈత మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... ప్రతి ఇంటికి ఒక మొక్క నాటుకోవాలని,దండు మల్కాపురం గ్రామాన్ని పర్యావరణ రహిత గ్రామంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్ మాట్లాడుతూ.. అడవుల విస్తీర్ణం తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఈత చెట్లను భావితరాల కోసం పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్, ఎస్సై శంకర్, గ్రామ ఉప సర్పంచ్ మీసాల నరసింహ,వార్డు సభ్యులు ఈర్లుల ఇంద్రసేన,కొత్త ఐలమ్మ, పొట్లపల్లి శివ,సంగం నరసమ్మ సుక్క రవి, అత్తాపురం సంతోష అంజిరెడ్డి, ఒంటెద్దు లక్ష్మమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి ,ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహ, గ్రామపంచాయతీ కారోబార్ పర్వతం శ్రీను, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తులకు ఘన స్వాగతం...!





నిజామాబాద్,అక్షిత ప్రతినిధి: నిజామాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ తంగిరాల మాధవీదేవి, జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి, జస్టిస్ గడి ప్రవీణ్ కుమార్లకు జిల్లా ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. న్యాయమూర్తులు ముందుగా రోడ్లు భవనాల శాఖ అతిథి గృహానికి చేరుకుని పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా జడ్జి జీవీఎన్. భరతలక్ష్మి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ వి. భుజంగరావు, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, వివిధ శాఖల అధికారులు, న్యాయ శాఖ అధికారులు, న్యాయ వాదులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు పూల మొక్కలు అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతించారు. తదనంతరం అతిథి గృహంలో జిల్లా జడ్జి, పోలీస్ కమిషనర్, అదనపు కలెక్టర్ తదితర అధికారులతో హైకోర్టు న్యాయమూర్తులు భేటీ అయి పలు అంశాలపై చర్చించారు.

## వరంగల్‌లో వైభవంగా శత, సహస్రశత కటాభిషేకం...

**వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**






కాజీపేట్, అక్షిత ప్రతినిధి : వరంగల్‌లోని ప్రముఖ వేయి స్తంభాల దేవాలయంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా శత, సహస్రశత కటాభిషేక మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాయినికి ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. తొలుత శ్రీ గణపతి మహారాజును దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, అనంతరం శ్రీ రుద్రేశ్వర స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, జలాశయాలు నిండాలని, రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. వ్యవసాయం, పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

## కోటగుళ్లలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

**భారీగా తరలివచ్చిన భక్తజనం**

**స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**





అక్షిత ప్రతినిధి భూపాలపల్లి: కాకతీయుల కళాక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ భవాని సమేత గణపేశ్వరాలయం (కోటగుళ్ల)లో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు.

ఉదయం గణపతి పూజతో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు.అనంతరం శ్రీ గణపేశ్వర స్వామి, నందీశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలతో విశేషంగా అలంకరించారు.

ఈ సందర్భంగా గణపురం మండల కేంద్రానికి చెందిన సాయిని శ్రీదేవి--రమేష్ దంపతుల కుమార్తె శ్రీ నిత్య జన్మదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి పట్టు వస్త్రాలు, అలంకరణ సామగ్రిని సమర్పించారు.

తొలి ఏకాదశి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు..

# ప్రైవేట్ దోపిడీ..





**సంపాదనే ధ్యేయంగా ప్రైవేట్ విద్యాసంస్థలు**

**గత ఏడాది కంటే ఈ సారి 20 శాతం ఫీజుల పెంపు**

**విద్యాశాఖ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాల యజమానులు**

**గణనీయంగా పెరిగిన పుస్తకాల ధరలు**

**అక్షిత న్యూస్ బాలాపూర్ (జులై 25):** ధనార్జనే ధ్యేయంగా ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి. నిబంధనలను ఉల్లంఘించి తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పెడుతున్నాయి. తమ స్కూల్లో మంచి ర్యాంకులు వస్తున్నాయని నాణ్యమైన విద్య అందిస్తున్నామని, నమ్మించి నట్టేట ముంచుతున్నాయి. ఈ ఏడాది గతంకంటే ఏకంగా 20 శాతం ఫీజులు పెంచడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. ఎల్కేజీ పిల్లలకే పుస్తకాలకు రూ.6,500 వరకు వసూలు చేయడం 1 పరిస్థితికి అద్దం పడుతోంది. పాఠశాలలపై నిఘా ఉంచాల్సిన విద్యాశాఖ అధికారులు మామూళ్ల మత్తులో పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. బాలాపూర్, బడంగ్పేట్ ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయి. మండల వ్యాప్తంగా పదుల సంఖ్యలో ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. జిల్లెలగూడ అల్మాస్గూడ, బడంగ్పేట్ తో పాటు బాలాపూర్ మండల కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. తమ పాఠశాల విద్యార్థులు ఇన్ని మార్కులు తెచ్చుకున్నారు. అన్ని మార్కులు తెచ్చు కున్నారంటూ విద్యార్థుల ఫొటోలు, మార్కులతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పట్టణాలు, గ్రామాల్లో రంగు రంగుల ఫొటోలతో పెద్ద బ్యానర్లు



ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలల్లో నియంత్రణ లేని ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. అడ్మిషన్,మెయింటనెన్స్, స్పెషల్ ఫీజులంటూ నిలువుదోపిడీ చేస్తున్నారు. పుస్తకాలు, నోట్ బుక్స్ తో పాటు పాఠశాల పేర్లతో ఉన్న బ్యాగులు సైతం విక్రయిస్తున్నారు. ఒక్కో వస్తువుకు పదింతల ధరలు వసూలు చేస్తున్నారు. బయటకొనే అవకాశం లేకుండా ఆ పాఠశాలలోనే కొనాలని నిబంధన విధిస్తూ తల్లిదండ్రులను నిలువుదోపిడీ చేస్తున్నారు.

**తల్లిదండ్రుల కమిటీటీవీ ...?**

విద్యాశాఖ నిబంధనల ప్రకారం ఆయా పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులు, పోషకులతో కమిటీ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కమిటీ సమావేశం ఏర్పాటు చేసి ఫీజులపై చర్చించి నిర్ణయం తీసు కోవాల్సి ఉంటుంది. కానీ ఏ ప్రైవేట్ పాఠశాలలోనూ తల్లిదండ్రుల కమిటీలను ఏర్పాటు చేయలేదు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే యాజమాన్యాలే ఫీజులను నిర్ణయిస్తున్నాయి. అలాగే ఈ ఏడాది అడ్మి షన్, ట్యూషన్ తో పాటు, పుస్తకాలు, యూనిఫామ్స్, షూ, టై, బెల్టు తదితరాల పేరుతో గత ఏడాది కంటే 20 శాతం ఫీజులు పెంచాయి. అడ్మిషన్ ఫీజు గత ఏడాది రూ.1000 ఉంటే, ఈ ఏడాది పాఠశాల స్థాయిని బట్టి రూ.2000 నుంచి రూ.3500 వరకు పెంచాయి. పుస్తకాల ధరలు కూడా గణనీయంగా పెంచేశాయి. ఎల్కేజీ, యూకేజీ, ఒకటి, రెండు, మూడవ తరగతుల పుస్తకాలకు రూ.4,500 నుంచి రూ.6,500 వసూలు చేస్తున్నారు. నాలుగు, ఐదు తరగతులకు రూ.5000 నుంచి రూ.7,500 తీసుకుం టున్నారు. 6 నుంచి 9వ తరగతి వరకు రూ.6,500, పదవ తరగతి పుస్తకాలు, స్టడీ మెటీరియల్కు రూ.9,500 నుంచి రూ.11,000 వరకు వసూలు చేస్తున్నా రు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో పాఠ్య, నోట్ పుస్తకాలు, టై, బెల్టులు విక్రయించొద్దని విద్యాశాఖ నిబంధనలున్నాయి. కానీ ఈ నిబంధనను యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. యథేచ్ఛగా వాటిని విక్రయిస్తూ విద్యార్థుల తల్లి దండ్రుల నుంచి వేలాది రూపాయలు దండుకుంటున్నాయి.

**పట్టించుకోని విద్యాశాఖ అధికారులు....**

ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల విద్యా ర్థులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశా లల్లో ఫీజుల నియంత్రణకు కమిటీలను ఏర్పాటు చేయలేదు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు కూడా నిర్వహించడం లేదు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో డీఈవోలు, ఎంఈవోలు సమావేశం కూడా నిర్వ హించలేదు. కనీసం ఎంత ఫీజులు వసూలు చేస్తున్నారో తెలుసుకునేందుకు పాఠశాలలను తనిఖీ చేసిన దాఖలాలు కూడా లేవన్న విమర్శలున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కొన్ని పాఠశాలల్లో అడ్మిషన్లు పూర్తయ్యాయి. కొందరు తల్లిదండ్రులు ఫలానా పాఠశాలలో అడ్మిషన్ కావాలంటూ విద్యాశాఖ అధి కారులను కోరితే వారే సిఫారసు చేసి, సీట్లు ఇప్పిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితిల్లో ఫీజుల నియంత్రణ ఎలా సాధ్యం అవుతుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బాలాపూర్ మండల విద్యాధికారి కృష్ణయ్య వివరణ కొరకు చరవాణిలో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

# గోవింద నామస్మరణతో మార్మోగిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం

**తొలి ఏకాదశిని పురస్కరించుకొని స్వామివారి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం గోవిందా నామస్మరణతో మార్మోగింది. తొలి ఏకాదశిని పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. ఉదయం నుంచి దేవాలయంలో విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని అర్చకులు తెలిపారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆషాఢమాసము శుక్లపక్ష ఏకాదశి నాడు విష్ణుమూర్తి పాలకడలిపై యోగనిద్రలోకి వెళ్ళే సందర్భాన్ని తొలిఏకాదశిగా అంటారని, స్వామి నిద్రించే రోజు కాబట్టి దీనిని శయన ఏకాదశి అని కూడా అంటారని అర్చకులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అపర భగీరథుడు తుమ్మలకు కృతజ్ఞతలు

**మర్యాద పూర్వకంగా కలిసిన "డా.పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్" సభ్యులు**





**ఖమ్మం /అక్షిత బ్యూరో :** గోదావరి నది జలాలను ఖమ్మం జిల్లా నేలపైకి తీసుకొచ్చిన అపర భగీరథుడు తుమ్మల నాగేశ్వరరావుకు డాక్టర్ పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మంలో తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన అసోసియేషన్ సభ్యులు ఈ మేరకు ఆయనకు పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఖమ్మం జిల్లా వ్యవసాయ భూములు ఎండిపోతున్నందున సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లాలో పారించిన అపర భగీరథుడు తుమ్మల అని కొనియాడారు. జిల్లాలో సాగు, తాగు నీటి ఎద్దడి ఈ సందర్భంగా పులిపాటి వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వివరించారు అలాగే కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి పూనుకొని ఖమ్మం నగరం ప్రఖ్యాత నగరంగా మారడానికి కంకణం కట్టుకున్న ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు 47 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హరిత భవనం కూడా జిల్లా జాతిని మరింత చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పట్నాయక్ వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శిలు మాధవరావు శ్రీనివాసరావు ట్రెజరరీ వరప్రసాదరావు నారాయణ పుల్లయ్య పవన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సౌకర్యాలతో ఫైర్ స్టేషన్..

**ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన**

**జడ్చర్ల, అక్షిత న్యూస్:** జడ్చర్ల పట్టణ ప్రజలకు అత్యవసర అగ్నిమాపక సేవలను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని నేషనల్ దాబా సమీపంలో నూతనంగా నిర్మించనున్న ఫైర్ స్టేషన్ భవన నిర్మాణానికి నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల



ప్రాణాలు, ఆస్తుల రక్షణలో ఫైర్ సర్వీసుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పెరుగుతున్న పట్టణ అవసరాలకు అనుగుణంగా ఆధునిక సౌకర్యాలతో ఫైర్ స్టేషన్ నిర్మాణం చేపట్టడం వల్ల అగ్నిప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో సత్వర స్పందనకు అవకాశం కలుగుతుందని అన్నారు.

జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని సమయానికి పూర్తి చేసేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్‌గా గుండె గణేష్ ముదిరాజ్ నియామకం..



**మియాపూర్ అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్ గా శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ డివిజన్ కు చెందిన సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్‌ను అధిష్ఠానవర్గం నియమిశీచారు. సందర్భంగా గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీ పట్ల అంకితభావం, ప్రజాసేవాలో ఉంటూ పార్టీ ఇచ్చిన ఆదేశాలను తూచ తప్పకుండా పాటించడం వల్ల తన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టాన వర్గం తనను జిల్లా కమిటీలో తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. తనపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి రావడానికి కారకులైన శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు లకి, స్థానిక నాయకులకు, అనుబంధ సంఘాల వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ అభివృద్ధి కి మరింత శక్తి వంచన లేకుండా పనిచేస్తానన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అందరిని కలుపుకొని, ప్రజలను చైతన్య పరుస్తామని పేర్కొన్నారు.


# జలసిరి వీబీ జిఆర్ఏఎమ్ జి పథకాల అమలుపై ఆర్మూర్ డివిజనల్ స్థాయి అవగాహన సదస్సు.....!



**ఆర్మూర్,అక్షిత ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జల సిరి మరియు పథకాలపై ఆర్మూర్ మండల కార్యాలయంలో శనివారం డివిజనల్ స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల క్లస్టర్ ప్రత్యేక అధికారి సాయిగౌడ్, జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి (జెడ్పీ) నిజామాబాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి. శివాజీ, ఆర్మూర్ ఎంపీవోతో పాటు డివిజన్ పరిధిలోని 13 మండలాల ఎంపీడీవోలు, ఏపీఓలు, ఏపీఎంలు, వీఓలు, వీఓఏలు పాల్గొన్నారు.

సమావేశంలో పథకం కింద రానున్న 15 రోజుల్లో డివిజన్ పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల్లో చేపట్టాల్సిన పనులపై అధికారులకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను వివరించారు. ఇందులో ప్రతి మండలంలో ఫార్మ్ పాండ్లు, పర్కొలేషన్ ట్యాంకులు, మ్యాజిక్ సోక్ పిట్స్, కమ్యూనిటీ సోక్ పిట్స్, రూఫ్‌టాప్ రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, కమ్యూనిటీ వాటర్ హార్వెస్టింగ్ పాండ్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటి సంరక్షణ, నీటి వనరుల సుస్థిర నిర్వహణతో పాటు గ్రామీణాభివృద్ధికి ఈ కార్యక్రమాలు దోహదపడతాయని అధికారులు తెలిపారు. నిర్ణయించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసి, అన్ని మండలాల్లో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# 6వ వార్డులో ఎస్ఐఆర్ ప్రక్రియ 100 శాతం పూర్తి....!



**ఆర్మూర్,అక్షిత ప్రతినిధి :** ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను 100 శాతం విజయవంతంగా పూర్తి చేసినట్లు వార్డు కౌన్సిలర్ షేర్ల మమతా-గంగాధర్ గౌడ్ (గంగూలీ) తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో విశేషంగా కృషి చేసిన బీఎల్‌వో మేఘన ను ప్రత్యేకంగా అభినందిస్తూ మేఘన సేవలను ప్రశంసించారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతోనే లక్ష్యాన్ని పూర్తిచేయగలిగామని కౌన్సిలర్ పేర్కొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు, ఐసీడీఎస్ భవనం నిర్మాణ పనులు

# నాణ్యతతో పూర్తి చేయాలి

**మేయర్ కోలగాని శ్రీనివాస్**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** నిర్ణీత గడువులోపు ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు, ఐసీడీఎస్ భవనం నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ వెజ్ మరియు నాన్-వెజ్ మార్కెట్లు, ఐసీడీఎస్ భవనం, పార్కింగ్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను, పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో శనివారం మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ తో కలిసి తనిఖీ చేసి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముందుగా పద్మనగర్ ఇంటిగ్రేటెడ్ వెజ్ మరియు నాన్-వెజ్ మార్కెట్ ను సందర్శించిన మేయర్, ఇప్పటికే ప్రజలకు అందుబాటులోకి వచ్చిన ఈ మార్కెట్ నిర్వహణను మరింత మెరుగుపర చాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్యం, వినియోగదారుల సౌకర్యాలు, వ్యాపారుల అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం కాశ్మీర్‌గడ్డ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన మేయర్, మిగిలిన పనులను వేగవంతం చేసి రాబోయే 30 రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు.తదుపరి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం ఎదురుగా నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను సమీక్షించిన మేయర్, నిర్మాణాన్ని అత్యున్నత ప్రమాణాలతో పూర్తి చేసి మూడు నెలల్లో ప్రారంభానికి సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.అనంతరం నిర్మాణంలో ఉన్న ఐసీడీఎస్ భవనం, పార్కింగ్ మరియు షాపింగ్ కాంప్లెక్స్ పనులను మేయర్, కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించారు. భవన నిర్మాణ నాణ్యత, పార్కింగ్ సౌకర్యాలు, షాపింగ్ కాంప్లెక్స్ రూపకల్పన, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, భద్రతా ప్రమాణాలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని ఆధునిక సౌకర్యాలతో భవనాన్ని పూర్తి చేయాలని, షాపింగ్ కాంప్లెక్స్‌లో వ్యాపారులకు మెరుగైన వసతులు, సందర్శకులకు విశాలమైన పార్కింగ్, సులభ రాకపోకలకు అనువైన ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మేయర్ కోలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, నగరంలో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని తెలిపారు. ఆధునిక మార్కెట్లు, సమగ్ర పార్కింగ్ సదుపాయాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు నగరాభివృద్ధికి కొత్త దిశను చూపుతాయని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే మౌలిక వసతుల కల్పనలో నగర పాలక సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ వై.సునీల్ రావు, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**ఎంజేపీటీ బాలుర పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు పోలీసుల అవగాహన..**

**విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి...**

**రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలి....**

**చౌటుప్పల్ ఎస్సై యాదగిరి**

**ఎంజేపీటీ పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ బీ. శిరీష రెడ్డి**





**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని చౌటుప్పల్ ఎస్సై యాదగిరి తెలిపారు. శనివారం చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపిటి బాలుర పాఠశాల, కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని ప్రిన్సిపాల్ బి శిరీష రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ ఎస్సై యాదగిరి హాజరై మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునని తెలిపారు. విద్యార్థులను క్రమశిక్షణలో పెంచవలసిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు, తల్లిదండ్రులపై కూడా ఉందని తెలిపారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు శారీరక,మానసిక ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తాయన్నారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత క్రమశిక్షణను అలవర్చుకోవాలని, సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసర ప్రాంతాల్లో ఎవరి దగ్గరైనా గంజాయి, మత్తు పదార్థాలు చూసినా,విక్రయాలు జరుగుతున్నా...కళాశాల యాజమాన్యం దృష్టికి లేదా పోలీసులకు బాధ్యతగా తెలియజేయాలన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు . విద్యార్థి దశ ఎంతో కీలకమని, ఈ సమయంలో తప్పుడు మార్గాల వైపు ఆకర్షితులు కాకుండా లక్ష్యం వైపు ప్రయాణం సాగించాలన్నారు.రోడ్డు ప్రయాణంలో చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అమూల్యమైన ప్రాణాలను రక్షించుకోవచ్చునని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ లో మాట్లాడటం, అతివేగం, నిర్లక్ష్యంగా, మద్యమత్తులో వాహనం నడపడం వంటివి అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైతే అట్టి వాహనదారుడు పై కేసు నమోదు అవుతుందని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ ను కచ్చితంగా పాటించాలన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే ట్రాఫిక్ నియమనిబంధనలపై అవగాహన పెంచుకొని తమ కుటుంబ సభ్యులకు కూడా చైతన్యం కలిగించాలని కోరారు. విద్యార్థులు క్షణికావేశంలో తెలిసి తెలియక ఎటువంటి నేరాలకు పాల్పడిన భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగ అవకాశాలను కోల్పోతారని హెచ్చరించారు. అనంతరం ప్రిన్సిపాల్ బి శిరీష రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు పోలీసులు సూచించిన విషయాలపై అవగాహన పెంపొందించుకొని తప్పక పాటించాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరిలో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి శిరీష రెడ్డి, ఏటీపీలు బి రవికుమార్,బి మహేంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుకు

# రైతులు సిద్ధం కావాలి

**రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి**

**తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం రైతులకు ప్రయోజనకరం**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**జయన్న తిరుమలాపూర్ గ్రామ రైతు సభలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





వనపర్తి అక్షిత ప్రతినిధి : ఎల్‌నినో ప్రభావం, తక్కువ వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శనివారం వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామంలో ఎల్‌నినో ప్రభావం, పంట మార్పిడి పై నిర్వహించిన రైతు గ్రామసభలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. డా. జిల్లెల్ల చిన్నారెడ్డి మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావం కారణంగా సంప్రదాయ సాగు విధానాల్లో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. రైతులు కేవలం దిగుబడినే కాకుండా పెట్టుబడి, నీటి లభ్యత, మార్కెట్ అవకాశాలను కూడా దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ప్రభుత్వం తీసుకుంటున్న అవగాహన కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒకే పంటపై ఆధారపడకుండా పంట మార్పిడి ద్వారా నష్టాలను తగ్గించుకోవడంతో పాటు స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, ఏ సందేహం వచ్చినా అధికారులను సంప్రదించాలని సూచించారు. భూసార పరీక్షలు చేయించుకుని వాటి ఆధారంగా ఎరువులు వినియోగిస్తే సాగు వ్యయం తగ్గి దిగుబడి పెరుగుతుందని వివరించారు. వర్షపు నీటిని ప్రతి గ్రామంలో సంరక్షించుకోవడం భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడుతుందని, రైతులు ఫార్మ్ పాండ్లు, ఇంకుడు గుంటలు, సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను విస్తృతంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. ప్రకృతి పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తే ఎలాంటి ప్రతికూల పరిస్థితులనైనా విజయవంతంగా ఎదుర్కోవచ్చని ఆయన అన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు వరి కాకుండా కందులు, పప్పుధాన్యాలు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. వ్యవసాయం, ఉద్యాన శాఖ అధికారుల సలహాలు తీసుకొని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలని, అధికారులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. నీటి వృథాను నివారించి ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించాలని, విద్యుత్ వినియోగంలో కూడా పొదుపు పాటించాలని సూచించారు. పంట పండించడంలో రైతులు ఎరువుల వినియోగాన్ని కూడా తగ్గించాలని, అధికంగా ఎరువుల వినియోగం వల్ల భవిష్యత్తులో భూముల సారం పై ప్రభావం పడే అవకాశం ఉందని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం బాధ్యతగా తీసుకోవాలని మొక్కలు నాటడం వల్ల పర్యావరణం సమతుల్యత పెరిగి వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, రాష్ట్ర ఎల్‌నినో కమిటీ ఛైర్మన్‌గా డా. జిల్లెల చిన్నారెడ్డి ఎంపిక కావడం జిల్లాకు ఎంతో గొప్ప విషయమని అన్నారు. జిల్లాలో ఈ సారి సుమారు 34 శాతం మేర కరవు పరిస్థితులు ఉన్నాయని, సంబంధిత మండలంలో అది 40 శాతం వరకు నమోదైందని తెలిపారు. ఈ ఏడాది వర్షపాతం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో వర్షాధార సాగు చేసే రైతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జయన్న తిరుమలాపూర్ గ్రామంలో సుమారు 3 వేల ఎకరాల్లో సాగు జరుగుతుండగా, అందులో 700 ఎకరాలు పూర్తిగా వర్షాధారంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటల కంటే తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం రైతులకు ప్రయోజనకరమని సూచించారు. రాబోయే పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, సందేహాలుంటే వ్యవసాయ అధికారులను సంప్రదించి వారి సూచనల మేరకు సాగు చేపట్టాలని రైతులకు పిలుపునిచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, మండల ప్రత్యేక అధికారి, డివైస్ ఓ సుధీర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, స్థానిక గ్రామ సర్పంచ్ గోపాల్, నాయకులు యాదయ్య, ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో పోలీసుల అవగాహన సదస్సు....!



ఆర్మూర్,అక్షిత ప్రతినిధి: ఆర్మూర్‌లో మన కాలనీ -- మన భద్రత, మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ ఎస్‌హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ ఆర్మూర్ కేజీబీవీ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా మత్తు పదార్థాల దుష్పరిణామాలు, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాల నివారణ, షీ టీమ్ సేవలు గురించి విద్యార్థులకు వివరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల భద్రత కోసం షీ టీమ్ సేవలను అవసరమైనప్పుడు వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంగామణి, అధ్యాపకులు,స్రవంతి పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంఖాల్ ప్రాథమిక పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ సిన విద్యాధికారి వెంకటేశ్వర్లు



మహేశ్వరం, అక్షిత ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలంలోని ప్రాథమిక పాఠశాల మంఖాల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మహేశ్వరం మండలంలోని ప్రాథమిక పాఠశాల, మంఖాల్ ను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాస స్థాయిలు,(ఎఫ్ఎల్ఎన్) (ఫౌండేషనల్ లిటరసీ అండ్ నూమ్ ) కార్యక్రమం అమలు, తరగతి గది బోధన, లైబ్రరీ నిర్వహణ, విద్యార్థుల నోట్‌బుక్స్, బోధనా విధానాలు, పాఠశాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వివిధ ప్రశ్నలు అడిగి చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలు, సాధారణ అవగాహనను స్వయంగా పరీక్షించారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే క్రమశిక్షణతో చదవాలని, ఉపాధ్యాయుల సూచనలను పాటించాలని, తల్లిదండ్రులు పెద్దలను గౌరవించాలని, మంచి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు విద్యార్థి కేంద్రిత బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి విద్యార్థి అభ్యాస పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, (ఎఫ్ఎల్ఎన్) లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలని, లైబ్రరీ వినియోగాన్ని మరింత పెంపొందించాలని, నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలో మహేశ్వరం మండల విద్యాధికారి డా. వి. కస్నా నాయక్ పాల్గొని పాఠశాలలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలపై వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.రేణుక , వనజ పాల్గొని జిల్లా విద్యాశాఖ అధికారి సూచనలను స్వాగతిస్తూ పాఠశాల అభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అధికారులతో ఆత్మీయంగా ముచ్చటించడం విశేషంగా నిలిచింది.

### మియాపూర్, మక్త డివిజన్ పరిధిలో

# పలు ప్రాంతాల్లో సర్ కార్యక్రమ పర్యవేక్షణ..

**పాల్గొన్నకాంగ్రెస్ పార్టీ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ ..**



మియాపూర్ అక్షిత ప్రతినిధి: భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో భాగంగా, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ మియాపూర్--మక్త డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి సర్ కార్యక్రమం అమలు తీరును ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.మియాపూర్--మక్త డివిజన్ పరిధిలోని ప్రగతి ఎన్క్లేవ్,ఆర్బిఆర్, జనప్రియ వెస్ట్ సిటీ, ప్రజయ షెల్టర్స్, బీకే ఎన్క్లేవ్, మక్త, జేపీ నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించిన శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ బీఎల్ఓలు, బీఎల్ఏలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులతో కలిసి సర్ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తమ ఓటరు నమోదు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరు సక్రమంగా నమోదై ఉందో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా భాగస్వామి కావాలని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా, ఎన్యూమరేషన్ ఫారమ్‌ను ఆన్‌లైన్‌లో కూడా సులభంగా సమర్పించవచ్చని ప్రజలకు వివరించారు. ఫారమ్‌ను ఎలా పూరించాలి, నమోదు, ధృవీకరణ ప్రక్రియను ఎలా పూర్తి చేయాలి అనే అంశాలపై ప్రజలకు దశలవారీగా అవగాహన కల్పించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకునేలా అవసరమైన మార్గనిర్దేశం, సహకారం అందించారు.అర్హత కలిగిన ప్రతి ఓటరు తమ నమోదు, ధృవీకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకునేలా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను సజావుగా పూర్తి చేయడానికి సహకరించాలని బీఎల్ఓలకు యలమంచి ఉదయ్ కిరణ్ సూచించారు.

ఈ కార్యక్రమాల్లో రావిపాటి వెంకటేశ్వరరావు , శంకర్ చారి, మహేశ్వర్, గోవర్ధన్, ఐన రెడ్డి,శ్రీకాంత్, సదానందం, గోపాలకృష్ణ, విజయలక్ష్మి, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, శరత్, మధు, రాధాకృష్ణ, సతీష్, ప్రవీణ్, వంశీ, రత్నాచారి, రామ్, శశి తదితరులతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పడమటితండాలో ఆగస్టు 2న బోనాలు సర్పంచ్ వినోద్ రాథోడ్



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటితండా గ్రామంలో వచ్చే నెల ఆగస్టు 2వ తారీకు ఆదివారం గ్రామంలో బోనాలు నిర్వహిస్తున్నట్టు గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ, గ్రామ సర్పంచిగా గెలిచిన తర్వాత మొట్టమొదటిగా నిర్వహిస్తున్న సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ గ్రామంలో ఉన్న ఆడపడుచులని చుట్టాలని పిలిపించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ.. గ్రామంలో బోనాలు మొదటిసారి నిర్వహిస్తున్న సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించే ఈ యొక్క బోనాల కార్యక్రమంలో.. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని అదేవిధంగా మాజీ సర్పంచులు మాజీ వార్డ్ మెంబర్లు మాజీ ఎంపీటీసీలు అధికారులు అభిమానులు పెద్ద ఎత్తున నిర్వహించే యొక్క బోనాల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా.. గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ వినోద్ రాథోడ్ విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఐఆర్ ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణపై గ్రామాలను జల్లెడ పడుతున్న కేఎల్ఆర్

### పెండ్యాల గ్రామంలో పర్యటించిన కిచ్చెన్న



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 3న సర్ ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణ ముగుస్తున్నందున్న ప్రతీ గ్రామాన్ని జల్లెడపతున్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, సర్ లో 100శాతం ఓటర్ల జాబిత అప్ డేట్ కావాలని బిఎల్ఎ లకు, పార్టీ నూతన అధ్యక్షులకు, సర్పంచ్ లకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కేఎల్ఆర్ పలు సూచనలు చేశారు.

గత ప్రభుత్వ హయాంలో చేసిన దొంగఓట్లను ఏరిపారేయాలని పిలుపునిచ్చారు. పట్టణం -- సొంతూరులో ఏదోఒక చోట మాత్రమే ఓటు ఉండాలని మరోసారి సూచించారు. చనిపోయిన వివరాలను సైతం నమోదు చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ ఓట్లు తొలగించేందుకు బీజేపీ కుట్రలు తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సజావుగా కొనసాగుతుందని కిచ్చెన్నగారు చెప్పారు. ఓట్లను అస్త్రంగా చేసుకుని. హస్తం పార్టీ నేతలు, కార్యకర్తల ఓట్లను తొలగించేందుకు బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

ప్రజాస్వామ్యానికి. సంక్షేమ పథకాలకు. ఓటే వజ్రాయుధం అన్నారు. కావున ప్రతీ ఓటరు తమ ఓటుహక్కును కాపాడుకోవాలన్నారు. మరో పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలంటే ఇప్పుడు జరుగుతున్న ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణలో పాల్గొని బిఎల్ఓ లకు సహకరించాలని లక్ష్మారెడ్డి -- ( కెఎల్ఆర్ ) కోరారు.

# రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం

### అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ అక్షిత బ్యూరో:** ప్రభుత్వ ఆదేశం ప్రకారం జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శనివారం జిల్లాలోని మాసాయిపేట మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి ఏడి ల్యాండ్ సర్వే కిషన్ ,మండల తహసిల్దార్ తో కలిసి అదనపు కలెక్టర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల సర్వే, రీ సర్వే తో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, భవిష్యత్తులో



భూమి వివాదాలు లేకుండా రికార్డులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుందని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్వే ప్రక్రియ సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ చర్యలలో భాగంగా నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, న్యాయపరంగా రావలసిన భూమి అందుతుందని తెలిపారు. భూములలో కబ్జాదారుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, పట్టా భూముల సర్వే అనంతరం రికార్డులను సరి చూసి సర్వే నెంబర్ల ప్రకారం హద్దుల నిర్ధారణ జరుగుతుందని, పట్టాలో ఒక సర్వే నెంబరు, మోకాలో ఒక సర్వే నెంబరు అంశాలపై మ్యాపింగ్ ప్రకారం పకడ్బందీగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ తయారు తర్వాత మార్పులు కష్టతరమని, భూములకు సంబంధించి స్పష్టమైన వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. సర్వేయర్లు, ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు.

అనంతరం పోతంశెట్టిపల్లి గ్రామంలో చెరువు సి ఖశీ భూమిని అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించి ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని తగు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే కిషన్, మాసాయిపేట తాసిల్దార్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాటల్లో కాదు.. చేతల్లో అభివృద్ధి చూపించడమే మా లక్ష్యం

### బెక్కెం మార్పు దిశగా మరో అడుగు..

### ప్రజల సమస్యలపై సర్పంచ్ కమలబాయ్ ఫోకస్





**చిన్నంబావి అక్షిత న్యూస్:** చిన్నంబావి మండలం బెక్కెం గ్రామంలో సమస్య ఏదైనా నా దృష్టికి వస్తే పరిష్కారం అయ్యే వరకు వదిలిపెట్టను అని బెక్కెం సర్పంచ్ కమలబాయ్ స్పష్టం చేశారు.గ్రామ ప్రజల అవసరాలు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని శనివారం బెక్కెం ప్రాథమిక పాఠశాలను ఆమె పరిశీలించారు. పాఠశాలలో గదుల కొరతతో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు త్వరలోనే చెక్ పెట్టేందుకు అధికారులతో సమన్వయం చేసుకుని కొత్త గదుల నిర్మాణానికి ఎస్టిమేషన్ సిద్ధం చేయిస్తామని తెలిపారు.

అంతేకాకుండా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా, విద్యార్థులకు సురక్షితంగా ఉంచేందుకు ప్రహరీ గోడ పక్కన ఉన్న పందుల పాకను తొలగించాలని ఆదేశించారు. గ్రామ శివారులో ప్రత్యామ్నాయంగా స్థలం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.బెక్కెం గ్రామంలో ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ సమస్యనూ నిర్లక్ష్యం చేయబోమని ప్రతి సమస్యను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని సర్పంచ్ కమలబాయ్ తెలిపారు. మాటల్లో కాదు,చేతల్లో అభివృద్ధి చూపించడమే లక్ష్యం బెక్కెం ప్రజల కోసం బెక్కెం అభివృద్ధి కోసం ముందడుగు వేస్తాం.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ధరసింగ్, పంచాయతీ కార్యదర్శి గోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ శివ, కోట్ల రాము, మందాడి కృష్ణ, డీఎన్ రాము, స్వామి, మద్దిలేటి, గోవింద్, నారాయణతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటం చేస్తా..

### బి.ఓ.సి. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కంటే వెంకటస్వామి



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లాలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ ( బి ఓ సి ) కార్మికుల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తానని బి.ఓ.సి. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన కంటే వెంకటస్వామి ప్రకటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి చట్టబద్ధంగా రావాల్సిన సంక్షేమ పథకాలు, ప్రమాద బీమా, పెన్షన్, విద్యా సహాయం, ప్రసూతి ప్రయోజనాలు, వైద్య సహాయం వంటి అనేక హక్కులు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, అర్హులైన ప్రతి భవన నిర్మాణ కార్మికుడిని సంక్షేమ బోర్డులో నమోదు చేసి అన్ని సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికులపై జరుగుతున్న దోపిడీ, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న శ్రామికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ట్రేడ్ యూనియన్ ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. అవసరమైతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టి కార్మికుల హక్కులను సాధిస్తామని హెచ్చరించారు.భవన నిర్మాణ కార్మికులంతా సంఘటితమై ట్రేడ్ యూనియన్ జెండా కింద ఐక్యంగా పోరాటాల్లో పాల్గొని తమ హక్కులను కాపాడుకోవాలని కంటే వెంకటస్వామి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ సంఘం అధ్యక్షులుగా కే వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా దాసరి ప్రసాద్ లను ఎన్నుకోవడం జరిగింది.